@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
# నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | శనివారం 15, మార్చి 2025 | పేజీలు: 04

## పరిపక్వతతో రేవంత్ పాలన..



పొలిటికల్ ఎమ్మెల్సీలో సామాజిక న్యాయం

focus mark

అందరి అంచనాలను తల్లకిందులు చేస్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు వేర్వేరు సామాజక వర్గాలకు చెందిన వ్యక్తులకు ప్రాధాన్యత ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో అగ్ర కులస్తులకే ముఖ్యంగా రెడ్డి సామాజిక వర్గానికి ఎక్కువ ప్రాధన్యత ఉంటుంది అనే ఆరో పనణలను తిప్పికొడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసో పేతమైన నిర్ణయం తీసుకున్నాడు. ఈ ముగ్గురు వ్యక్తులకు ప్రత్యే కమైన స్వరూపాలను కల్గిన వారు. తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన వారు. ఒకరు ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వారైతే,మరోకరు దళిత సామాజిక వర్గం, కాంగ్రెస్ పార్టీలో కీలక మైన వ్యక్తి. ఎమ్మెల్యే, ఎంపీగా అవకాశం దక్కకున్న నిరాశకు గురికాకుండ పార్టీ జెండా పెద్ద పదవి అని భావిస్తు డిబెట్‌లలో పాల్గొంటారు. ఎక్కడ కూడ పార్టీకి గాని సీఎంకి గాని వ్యతిరేకంగా మాట్లాడిన ధాకలాలు లేవు అది అద్దంకి దయాకర్ ప్రత్యేకత అందుకే అతరి సమర్ధతను గుర్తించి సీఎం రేవంత్‌రెడ్డి పొలిటికల్ ఎమ్మెల్సీగా అవకాశం కల్పిం చారు. ఇక శంకర్‌నాయక్ సీనియర్ నాయ కులు కాంగ్రెస్ పార్టీపై విధేయతతో ఉంటు తన నియోజకవర్గంలో నుండి పార్టీ ఎవరిని నిలబెట్టి వారి గెలుపు కోసం నిస్వార్ధంగా పని చేసి పార్టీ పెద్దల మనసులను చూర గొన్నాడు. ఫైర్‌బ్రాండ్ విజయశాంతి సినీ రంగంలో తనకు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని తల్లి తెలంగాణ పార్టీని పెట్టి తెలంగాణ ఉద్యమంలో కీలకంగ పనిచేశారు. గతంలో బీజీపీ తర్వాత బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పార్టీ నుంచి సస్పెండ్ చేశారు తరువాత కాంగ్రెస్‌లో చేరిన విజయశాంతి పార్టీ నియమాలకు కట్టుబడి ఉంటూ.. అధిష్టానం వద్ద అనకువగా ఉండటం, మహిళాకావడం (మిగతా 2లో..)



సంపాదకీయం





## నాగారంలోని ఆ 50ఎకరాలు భూదాన్ భూములు కావు

- లావాదేవీలకు అనుమతిచ్చి.. ఎలా వెనక్కి తీసుకుంటారు?
- కాంపిటెంట్ అథారిటీ ఉత్తర్వులపై హైకోర్టులో సవాల్

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 14:

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారంలోని సర్వే నెంబర్ 181లో ఉన్న 50 ఎకరాల భూములపై మరో వివాదం తలెత్తింది. అవి భూదాన్ యజ్ఞబోర్డు భూములే అని కాంపిటెంట్ అథారిటీ కం రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను సవాలు చేస్తూ హైకోర్టులో వ్యాజ్యం దాఖలయింది. ఈఐపీఎల్ కన్‌స్ట్రక్షన్స్, ఆ సంస్థ మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీధర్‌రెడ్డి ఈ పిటిషన్ వేశారు. అవి ప్రస్తుతం భూదాన్ భూములు కావని, వాటిపై (మిగతా 2లో..)

## గ్రూప్-3 పరీక్షా ఫలితాలు


# విడుదల

### టాప్-10లో ర్యాంకుల్లో 9 మంది పురుషులే..

- 2,49,557 మంది జనరల్ ర్యాంకుల ప్రకటన
- 339 (75.38)తో ప్రథమ ర్యాంకు సాధించిన అర్జున్‌రెడ్డి
- ఓఎంఆర్ షీట్లు నెల రోజులు ఆన్‌లైన్‌లో..
- పారదర్శకంగా ప్రక్రియ: బుర్రా వెంకటేశం

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 14:

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) పోటీ పరీక్షల ఫలితాల్లో పురుషుల హవా కొనసాగుతోంది. గ్రూప్-3 పరీక్ష ఫలితాల్లోనూ వారే టాపర్లుగా నిలిచారు. గతేడాది నవంబరు 17, 18వ తేదీల్లో నిర్వహించిన గ్రూప్-3 ఫలితాలను టీజీపీఎస్సీ శుక్రవారం ప్రకటించింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 1388 పోస్టుల భర్తీకి సంబంధించి నిర్వహించిన ఈ పరీక్షకు మొత్తం 5,36,400 మంది దరఖాస్తు చేసుకోగా 2,67,921 మంది అన్ని (3) పేపర్లకు హాజరయ్యారు. వీరిలో 18,364 మందిని ఇన్వ్యాలీడ్‌గా ప్రకటించారు. మిగతా 2,49,557 మంది జనరల్ ర్యాంకింగ్ వివరాలను కమిషన్ విడుదల చేసింది. అలాగే టాప్-10 జనరల్ ర్యాంకులు, టాప్-10 మహిళా ర్యాంకులను విడుదల చేశారు. టాప్-10 జనరల్ ర్యాంకింగ్స్‌లో తొమ్మిది మంది పురుషులుండగా, ఒక్కరే మహిళ ఉన్నారు. మొత్తం 450 మార్కులకుగాను 339.239 (75.38 శాతం) మార్కులు సాధించి కుకునూరి అర్జున్‌రెడ్డి టాపర్‌గా నిలిచారు. గత జనవరిలో ఈ పరీక్ష ప్రిలిమనరీ కీ విడుదల చేయగా.. అందులో అభ్యర్థుల నుంచి స్వీకరించిన అభ్యంతరాలపై నిపుణుల అభిప్రాయాలు సేకరించామని టీజీపీఎస్సీ తెలిపింది. జనరల్ ర్యాంకింగ్స్ నుంచి అభ్యర్థులను ఎంపిక చేసి ధ్రువపత్రాల పరిశీలనకు పిలుస్తామని కమిషన్ కార్యదర్శి పేర్కొన్నారు. కాగా, గ్రూప్-3 పరీక్ష, సమాధాన పత్రాల పరిశీలన, ఫలితాల వెల్లడిని అత్యంత పారదర్శకంగా నిర్వహించామని కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. పరీక్ష రాసిన (మిగతా 2లో..)





## స్పీకర్‌పై విమర్శలు అనైతికం

- ప్రజాస్వామ్యం సభా మర్యాదలు గౌరవించాలి
- శాసనసభలో స్పీకర్ స్థాయిని తగ్గించేలా ఆయన మాట్లాడారు
- సభ నీ ఒక్కడిది కాదని స్పీకర్‌ను ఉద్దేశించి అనడం సరికాదు
- మంత్రి పొన్నం ప్రభాకర్

2



## డీలిమిటేషన్‌పై దుష్ప్రచారం

- తెలంగాణలో కాంగ్రెస్‌కు ప్రజా వ్యతిరేకత
- డీలిమిటేషన్ అంశంపై ద అనవసర వాదనలు మానుకోవాలి
- రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్

2



## దేశవ్యాప్తంగా హోలీ వేడుకలు

- సంభాల్‌లో 46 ఏళ్ల తరవాత సంబరాలు

2

### రాష్ట్రాభివృద్ధి పక్కనపెట్టి.. ఢిల్లీలో

# చిట్‌చాట్లేనా?

- రాజాసింగ్ వ్యాఖ్యలతో రేవంత్ రెడ్డి దొరికిపోయారు..
- రహస్య సమావేశం సిగ్గుచేటు
- తెలంగాణ కోసం కాదు.. ఢిల్లీ పెద్దల కోసం రేవంత్ టూర్లు?
- ఢిల్లీ టూర్లతో రాష్ట్రానికి నిధులు శూన్యం
- పాలన చేయలేకపోతే, పాతగజ్జెలు మోగించవద్దు”
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 14:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే ఢిల్లీ పర్యటనలు చేస్తూ, రాష్ట్రానికి ఎటువంటి నిధులు తీసుకురాలేకపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. సీఎం పదవి చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం 39 సార్లు ఢిల్లీకి వెళ్లినా, రాష్ట్రాభివృద్ధికి సంబంధించి ఒక్క రూపాయి నిధులైనా తీసుకురాగలిగారా? అంటూ ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు ఏ విధమైన ప్రయోజనం లేకుండా కేవలం రాహుల్ గాంధీకి బుద్ధిమంతుడిలా కనిపించేందుకు (మిగతా 2లో..)





### సీతారామ ప్రాజెక్టు పనుల్లో

# స్పీడ్ పెంచాలి

- ఖమ్మం-కొత్తగూడెం సాగుకు ఊతమిచ్చే సీతారామ ప్రాజెక్ట్
- సీతారామ ప్రాజెక్ట్ పనుల్లో నాణ్యత వేగం కీలకం
- జూలూరుపాడు టన్నెల్ పూర్తికాగానే పాలేరు రిజర్వాయర్‌కు గోదావరి నీరు
- సీతారామ ప్రాజెక్ట్ పనుల పురోగతిపై మంత్రులు ఉత్తమ్, తుమ్మల సమీక్ష

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 14:

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సమావేశమై సీతారామ ప్రాజెక్ట్ మిగిలిన పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో సత్తుపల్లి ట్రంక్, ప్రాజెక్ట్ నిర్మాణ దశలు, భూసేకరణ, ఖర్చు, పనుల నాణ్యత, భవిష్యత్ ప్రణాళికలపై విస్తృతంగా చర్చ జరిగింది. ప్రస్తుతం సత్తుపల్లి ట్రంక్ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో మంత్రులు పనుల పురోగతిని సమీక్షించారు. ప్రాజెక్ట్ నాణ్యత, ఖర్చుల నియంత్రణ, పనుల వేగం తదితర అంశాలపై మంత్రులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా, సత్తుపల్లి ట్రంక్ పనులను ఈ ఏడాది లోపు పూర్తి చేయాలని, అలాగే పంప్ హౌస్-4 నిర్మాణాన్ని కూడా వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన ముగించేందుకు కలెక్టర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. పని నాణ్యత, ఖర్చు నియంత్రణ, సమయపాలన వంటి అంశాల్లో అధికారులు, కాంట్రాక్టర్లు, సంబంధిత శాఖలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అదనంగా, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమీక్షించి పనులను (మిగతా 2లో..)



## కీచక కి‘లేడీ’

- పాఠశాలల పిల్లలకు మత్తు మందు ఇచ్చి మృగాళ్లకు అప్పజెప్పుతున్న వైనం
- పోలీసుల విచారణలో విస్తుపోయే నిజాలు

2

# పరిపక్వతతో రేవంత్ పాలన

(మొదటి పేజీ తరువాయి..)

వల్ల ఆమెకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చినట్టు తెలుస్తుంది.కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛ ఎక్కువ.ఎవరికి వారే తమ అభిప్రాయాలను మీడియా ముందు వెల్లగక్కుతారు.కానీ సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న సీనియర్లను, జూనియర్లను కలుపపోయి అధికారం చేజిక్కించుకోవడం విశేషం. ఇది ఒక ఎత్తు అయితే మంత్రి వర్గ విస్తరణలో చాలా జాగ్రత్తగా ఆచీ తూచీ అడుగులు వేస్తు సామాజిక న్యాయం పాటిస్తు అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించారు. మంత్రి వర్గ విస్తరణ అనంతరం ఎవరి అభ్యంతరాలు వ్యక్తం చేయకుండ తన ద్కెన శ్కెలిలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహరించారు. ఎంపీల టికెట్ విషయంలో,నామినేటెడ్ పదవుల విషయంలో కూడ తన చాణక్య నీతిని ప్రదర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలను అమలు పర్చడంలో,కొత్త మరి కొన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తు ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ఆరోపణలు తను తిప్పికొట్టమేకాకుండ తన మంత్రి వర్గం,ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ సీనియర్లతో సమర్థవంతంగా ఎదురుదాడి చేస్తున్నారు. గతంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ చేసిన తప్పిదాలను ఎండగట్టంలో సఫలీకృతం అవుతున్నాడు సీఎం రేవంత్‌రెడ్డి. మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌజ్‌కే పరిమతం అయితే...సీఎం రేవంత్‌రెడ్డి పాలనపై మాజీ మంత్రి ఆ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులు నజర్‌పెట్టి లేనివి ఉన్నట్టుగా క్రియేట్ చేసేందకు కొన్ని సోషల్ మీడియా సంస్థలను నిమయంచి బట్టకాల్చి మీదేసే ప్రయత్నాలు చేస్తున్న వాటిని సమర్థవంతంగా ఛేదిస్తున్నాడు. మచ్చుకు ఇటీవల యూట్యూబ్‌లలో ఇద్దరు మహిళా జర్నలిస్టులు వృద్ధ మహళలచే అకారణంగా, తప్పుడు కూడతలు కూయించిన ఘటను పోలీసులు ఛేదించిన విషయం తెలిసిందే..ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ పార్టీ ఏడాదిన్నర పాలనలో అడుగడుగున ప్రతిపక్ష బీఆర్ఎస్ చేసే కుటిల కుట్రలను ఎదురు కుంటున్నాడు.వాళ్లు ఎన్ని అడ్డంకులు పెట్టినా లెక్కచేయకుండ ప్రజలకు జవాబుదారి తనంగా నడుచుకుంటు ముందుకు సాగుతున్నాడు సీఎం రేవంత్‌రెడ్డి.ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలు చేయాలని సుప్రీం కోర్టు ప్రకటంచడంతో దేశంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకట న చేయక ముందే మొట్టమొదటి సారిగా అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలం మని, దానిని స్వాగతిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం, అలాగే బీసీ కుల గణన చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చూస్తుంటే ఆయన రాజనీతికి నిదర్శంగా చెప్పవచ్చు. ఆయనకు దళితులపై,బీసీలపై ఉన్న అభిమానం, సామాజిక బాధ్యతకు నిదర్శం.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీలకు జనాభ ప్రకారం అవకాశాలు కల్పించలేదు.కానీ ఇప్పుడు బీసీ వర్గీకరణ జరుగాలంటూ లేని ప్రేమ ఒలకపోయడం అవకాశ రాజకీయాలే తప్ప మరోది కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. దళితులను ముఖమంత్రి చేస్తానని చెప్పిన బీఆర్ఎస్ పార్టీ మాటతప్పిందనే ఆరోపణ లేకపోలేదు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులకు మిత్తీలు కడుతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి,ఆయన మంత్రి వర్గం పలు మార్లు చెప్పడంతో పాటు లెక్కలు కూడ వెల్లడిరచిన విషయం విధితమే. ఇలా అవకతవకలు ఉన్న ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాడు సీఎం రేవంత్‌రెడ్డి.ఇలా అవరోధాలు ఎన్ని ఎదురైన తను అనుక్నుట్టు పాలన సాగిస్తు ప్రజలకు జవాబు దారితనంగా రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నడు.ఏది ఏమైన సీఎం రేవంత్‌రెడ్డి గట్స్ ఉన్న రాజకీయ నేత.

**మాంకలి తరుణ్ (జర్నలిస్ట్ చీఫ్ ఎడిటర్)**

### నాగారంలోని ఆ 50 ఎకరాలు
## భూదాన్ భూములు కావు

(మొదటి పేజీ తరువాయి..)

గతంలో లావాదేవీలు జరిపి, ఇప్పుడు ఎలా వెనక్కి తీసుకుంటారని ప్రశ్నించారు. దీనిపై జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. భూదానం ద్వారా వచ్చిన భూములను వ్యవసాయం కోసం ఇస్తారని, అవి వారసులకు వెళ్తాయే తప్ప ఇతరులకు బదిలీచేయడానికి వీల్లేదని పేర్కొంది. వివాదంలో ఉన్న భూముల్లో ఇతరత్రా లావాదేవీలు జరిపేందుకు ప్రభుత్వమే అనుమతి ఇచ్చి.. ఇప్పుడు వెనక్కి తీసుకుంటామని చెప్పడాన్ని పిటిషనర్ ప్రశ్నిస్తున్నారని తెలిపింది. ఆ భూములపై యథాతథ స్థితిని కొనసాగించాలని పేర్కొంటూ తదుపరి విచారణను ఈనెల 27కు వాయిదా వేసింది.

## దేశవ్యాప్తంగా హోలీ వేడుకలు

**లక్నో, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 14:**దేశమంతటా అత్యంత ఉల్లాసంగా, ఉత్సాహంగా హోలీ వేడుకలు జరిగాయి. జనమంతా రంగుళకేళిలో తేలియాడారు. ముఖ్యంగా చిన్నారులు వాటర్ గన్‌లను తీసుకుని రంగులు జల్లుకుంటూ ఉత్సాహాన్ని పంచుకున్నారు. కాగా.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సంభాల్‌లో మాత్రం 46 ఏళ్ల తర్వాత హోలీ ఘనంగా నిర్వహించారు. నాలుగు దశాబ్దాల తర్వాత తొలిసారిగా నగరంలోని కార్తికేయ ఆలయంలో హోలీ వేడుకలు వైభవంగా జరిగాయి. భక్తులు ఒకరినొకరు గులాల్ పూసుకుంటూ.. సంబరాలు జరుపుకున్నారు. హోలీ ఊరేగింపు సంభాల్‌లోని ఒక మసీదు ముందు నుంచి సాగింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్‌గా మారింది. వాస్తవానికి.. భస్మ శంకర్ ఆలయం అని కూడా పిలువబడే కార్తీక్ మహాదేవ్ దేవాలయం 1978లో మూసేశారు. మత అల్లర్లు నగరాన్ని కుదిపివేసిన తరువాత.. ఆలయం మూతపడింది. ఈ ఆయంలో46 సంవత్సరాల తర్వాత డిసెంబర్ 13, 2024న తిరిగి తెరిచారు. ఈ దేవాలయానికి విముక్తి కలిగిన తర్వాత వచ్చిన మొదటి హోలీ ఇది. అందుకే భక్తులు, హిందువులు పెద్ద ఎత్తున డీజే చప్పుళ్లతో నగర పుర వీధులు గుండా డ్యాన్స్‌లు చేస్తే ఘనంగా హోలీ నిర్వహించుకుంటున్నారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇటీవల సంభాల్ పోలీస్ అధికారి చేసిన వ్యాఖ్యలు కూడా వైరల్ అయ్యాయి. 'హోలీ ఏడాదికి ఒకసారి వస్తుంది. శుక్రవారం నమాజ్ 52 సార్లు చేసుకోవచ్చు. ఎవరికైనా హోలీతో ఇబ్బంది ఉంటే ఇంట్లోనే ఉండండి.' అని సంభాల్ పోలీస్ అధికారి అనుజ్ చౌదరి అన్నారు.



### హెూలీ వేడుకల్లో
## జగ్గారెడ్డి సందడి

- మిత్రులు, సన్నిహితులపై రంగులు చల్లి.. నృత్యాలు చేసిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్
- ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్ష

**సంగారెడ్డి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 14:**

హెూలీ వేడుకల్లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సందడి చేశారు. సంగారెడ్డిలో శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగిన వేడుకల్లో తన చిన్ననాటి మిత్రులు, సన్నిహితులు, స్థానిక ప్రజలపై రంగులు చల్లారు. మూడు గంటల పాటు సాగిన కార్యక్రమంలో డీజే పాటలు, డప్పు చప్పుళ్లకు అనుగుణంగా డ్యాన్స్‌లు వేశారు. తానే స్వయంగా డప్పు కొడుతూ నృత్యం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం పట్టణంలోని రాంమందిర్ కమాన్ వద్ద ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని అందరినీ ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ రాంమందిర్ వద్ద రెండు దశబ్దాలుగా హెూలీ సంబురాలు నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. తెలంగాణలో అత్యంత ఘనంగా జరుపుకొనే పండుగల్లో హెూలీ ఒకటని, పండుగ వేళ ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. సంగారెడ్డిలో హెూలీ పండుగను ఏటా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. వివిధ రకాల రంగుల మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని రకాల సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. నిరంతరం ఏదో ఒక సమస్య ఉంటుందని, అన్నీ మర్చిపోయి సంతోషంగా హెూలీ జరుపుకునేందుకు తన వంతు ప్రయత్నం చేశానన్నారు.

### స్పీకర్‌పై విమర్శలు
# అనైతికం

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 14:**

రాష్ట్రంలో శాసనసభా సమావేశాల్లో జరుగుతున్న పరిణామాలపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో స్పందించారు. చట్టసభల్లో ప్రజాస్వామ్య ధోరణులు, సభా సంప్రదాయాలను గౌరవించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సభకు నాయకుడు అయితే, మొత్తం సభకు అధిపతి స్పీకర్ అవుతారని స్పష్టం చేశారు. అయితే, అటువంటి స్పీకర్‌ను లక్ష్యంగా చేసుకొని, "సభ మీ ఒక్కడిదే కాదు" అంటూ మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. స్పీకర్ సభా సంప్రదాయాల ప్రకారం అవకాశమిస్తే, "సభ మీది కాదు" అని తిరిగి వ్యాఖ్యానించడం, కనీసం తనను సంప్రదించే అవకాశాన్ని కూడా ఇవ్వకుండా మాట్లాడడం అనైతికమని బీఆర్ఎస్ నేతలు విమర్శించడం అనర్థకమని పొన్నం అన్నారు. ఈ పరిణామాలను బీఆర్ఎస్ నాయకత్వం గమనించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. బీఆర్ఎస్ నేత జగదీశ్వర్ రెడ్డి చేసిన చర్యలు అసంబద్ధమని, స్పీకర్‌ను సభ వేదికపై ఉద్దేశ్యపూర్వకంగా విమర్శించడం సరికాదని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ శాసన మండలి చైర్మన్‌పై కాగితాలు విసిరిన ఘటనను గుర్తు చేస్తూ, అప్పుడు సభా సంప్రదాయాలను పాటించని వారే ఇప్పుడు నిరసనలు తెలపడం హాస్యాస్పదమని విమర్శించారు. "ప్రజాస్వామ్య విలువలను కాపాడే కనీస జ్ఞానం అయినా బీఆర్ఎస్ పార్టీకి రావాలి" అని హితవు పలికారు. సభలో ప్రవర్తించాల్సిన విధానాన్ని బాగా తెలిసినప్పటికీ, ఉద్దేశ్యపూర్వకంగా అవతలి పార్టీపై దాడి చేయడం బీఆర్ఎస్ నాయ ప్రవర్తనలో



కనిపిస్తోందని పేర్కొన్నారు. శాసనసభకు కొన్ని సంప్రదాయాలు, నియమాలు ఉంటాయని, ఆ నియమాలను గౌరవించకపోతే అది ప్రజాస్వామ్యానికి మచ్చకలిగినట్లే అవుతుందని అన్నారు. "బీఆర్ఎస్ తన పొరపాట్లను మరిచి, ఇప్పుడు నిరసనలకు పిలుపునివ్వడం హాస్యాస్పదం" అని మంత్రి ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో సభా సంప్రదాయాలను ఉల్లంఘించిన విషయాలను ప్రజలు మర్చిపోలేరని హెచ్చరించారు. "ప్రజాస్వామ్యంలో ప్రతీ రాజకీయ పార్టీ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ప్రజలు అందరి చర్యలను గమనిస్తున్నారు. సభా సంప్రదాయాలను దుర్వినియోగం చేయడం ప్రజాస్వామ్యానికి హానికరం" అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

### రాష్ట్రాభివృద్ధి పక్కనబెట్టి.. ఢిల్లీలో
## చిట్‌చాట్లేనా?


(మొదటి పేజీ తరువాయి..)

సీఎం ఢిల్లీకి వరుస పర్యటనలు నిర్వహిస్తున్నారని, కానీ రాష్ట్ర ప్రగతికి మాత్రం ఎలాంటి ప్రయోజనం కనిపించడంలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ ఇవాళ తన ట్విట్టర్ ఖాతా ద్వారా వరుసగా పలు ఆరోపణలు చేశారు. తెలంగాణలో సాగునీటి సమస్య తారాస్థాయికి చేరుకుందని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నప్పటికీ, సీఎం కనీసం సమీక్షా సమావేశం కూడా నిర్వహించకుండా ఢిల్లీ టూర్లలో మునిగిపోయారని విమర్శించారు. "గల్లీలో హెూదా మరిచి తిట్లు, ఢిల్లీలో చిట్‌చాట్లు" అనే ఉవాచతో రేవంత్ రెడ్డిపై సెటైర్ వేసిన కేటీఆర్, "తన కార్యాలయం దాటి బయటకు రావడానికి కూడా తడబడే రేవంత్, ఢిల్లీలో మాత్రం మాటలతో కోటలు కడుతున్నారు" అంటూ ఎద్దేవా చేశారు. తెలంగాణ రైతులు నీటి కోసం పోరాడుతున్నా, రాష్ట్రంలో పథకాలు సరిగ్గా అమలుకావడం లేదని అసంతృప్తి వ్యక్తమవుతున్నా, సీఎం మాత్రం ప్రజా సమస్యలను పక్కన పెట్టి రాజకీయ లబ్ధికోసం ఢిల్లీలో కాలక్షేపం చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి తన అధినేత రాహుల్ గాంధీతో వ్యక్తిగత సంబంధాలను బలపరచుకోవడం కంటే, తెలంగాణ ప్రజలకు ఎలా మేలు చేస్తారు? రాష్ట్రానికి ఎలాంటి సహాయం తీసుకొస్తారు? అనే అంశాలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. "తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటు వేయడం వల్ల మోసపోయామని గ్రామా గ్రామాన, గల్లీ గల్లీలో తీవ్ర అసంతృప్తితో మాట్లాడుతున్నారు" అని కేటీఆర్ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా గాలిమాటలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేయడం సరికాదని, ప్రజలు త్వరలోనే నిజమైన పరిస్థితిని అర్థం చేసుకుంటారని ఆయన హెచ్చరించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేయాల్సిన సీఎం రేవంత్ రెడ్డి, ఢిల్లీ టూర్లు, రాజకీయ మేథస్సుతోనే పరిమితం అవుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. "ముఖం బాగోలేక అద్దం పగలగొట్టినట్లు, పాలన చేయలేకపోతే పాతగజ్జెలు మోగించవద్దు" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ ఇప్పటికైనా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని, అధికారంలో ఉన్న పార్టీగా ప్రజలకు న్యాయం చేయడం మీ బాధ్యత అని హెచ్చరించారు. చివరగా, "జాగో తెలంగాణ జాగో" అంటూ ప్రజలను అప్రమత్తం కావాలని పిలుపునిచ్చారు.

# కీచక కి'లేడీ'..

**వరంగల్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 14:**

వరంగల్‌లో ఓ కిలేడీ అమాయక ఆడపిల్లలే లక్ష్యంగా ఆమె చేసిన ఘోరాలు సినీ స్టోరీని తలపిస్తున్నాయి. మత్తుమందులకు అలవాటు పడి ముఠాగా ఏర్పడిన వారంతా చేసిన అకృత్యాలు పోలీసులనే అవాక్కయ్యేలా చేస్తున్నాయి. వారు చేసిన దారుణాలు తెలుసుకుంటే ఆడపిల్లలను పాఠశాలలకు పంపాలంటేనే భయం వేస్తుంది. హనుమకొండ జిల్లా దామెర మండలానికి చెందిన ఓ కిలాడీ లేడీ కొంతకాలంగా వరంగల్ మిల్స్ కాలనీలో నివాసం ఉంటోంది. డ్రగ్స్‌కు బానిసైన సదరు మహిళ తనతోపాటు డ్రగ్స్‌కు అలవాటు పడిన ఓ అమ్మాయి, నలుగురు యువకులతో కలిసి ముఠా ఏర్పడింది. ఈజీ మనీ కోసం అలవాటు పడిన వారంతా పాఠశాల బాలికలే లక్ష్యంగా దారుణాలకు పాల్పడ్డారు. వరంగల్‌లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద రెక్కీ నిర్వహించే కిలేడీ స్కూళ్లకు వెళ్లే బాలికలతో పరిచయం పెంచుకునేది. అలా ఎంపిక చేసుకున్న బాలికలకు రోజూ మాటలు కలిపి తాను మంచిదాన్నని నమ్మించేది. బాగా పరిచయం ఏర్పడిన తర్వాత బయటకు వెళ్దామని చెప్పి కిడ్నాప్ చేసేది. అనంతరం బాలికలకు మత్తు పదార్థాలు ఇచ్చి అప్పటికే తన గ్యాంగ్‌కు టచ్లో ఉన్న మానవ మృగాలకు వారిని అప్పగించేది. వారంతా డ్రగ్స్ మత్తులో ఉన్న బాలికపై అత్యాచారం చేసి కామవాంఛలు తీర్చుకునే వారు. అనంతరం బాలికను తిరిగి ఆ మహిళకు అప్పగించేవారు. ఈ విధంగా బాలికలను వివిధ జిల్లాలకు సైతం కిలేడీ తిప్పేదని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే రెండ్రోజుల క్రితం మిల్స్ కాలనీలో ఓ బాలిక కిడ్నాప్ అయ్యింది. చిన్నారి తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే రెండ్రోజుల తర్వాత బాలిక తనంతట తానే ఇంటికి వచ్చేసింది. ఈ విషయం పోలీసులకు తెలపగా బాలికను ఆరా తీశారు. నిన్ను ఎవరు తీసుకెళ్లారు, ఎక్కడికి తీసుకెళ్లారంటూ పలు ప్రశ్నలు సంధించారు. ఓ మహిళ తనకు కొన్ని రోజుల క్రితం పరిచయం అయ్యిందని, బయటకు వెళ్దామని చెప్పి తీసుకెళ్లిందని వెల్లడించింది. అనంతరం మత్తుమందు ఇచ్చిందని ఆ తర్వాత ఏం జరిగింతో



తెలియదంటూ చెప్పుకొచ్చింది. ఈ మేరకు సదరు బాలికను ఆస్పత్రికి తీసుకెళ్లిన ఖాకీలు వైద్య పరీక్షలు చేయించారు. దీంతో డ్రగ్స్ పాజిటివ్‌గా తేలింది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు కిలేడీ గ్యాంగ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వీరి ఆకృత్యాలు తెలుసుకున్న బాలికల తల్లిదండ్రులు భయంతో వణికిపోతున్నారు. ఒంటరిగా పిల్లలను పాఠశాలలకు పంపించాలంటేనే బెంబేలెత్తుతున్నారు. ఒక్క వరంగల్ నగరమే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్?లు ఇంకేమైనా ఉన్నాయా? అనే ఆలోచనలో పడ్డారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్?లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



### సీతారామ ప్రాజెక్టు పనుల్లో
## వేగం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి..)

మరింత వేగవంతం చేయాలని సూచించారు. ప్రాజెక్ట్ పనుల్లో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే సమాచారం అందించాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. సీతమ్మ సాగర్ బ్యారేజీ నిర్మాణాన్ని రాబోయే మూడు సంవత్సరాలలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ బ్యారేజీ ద్వారా 500-600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలతో సాగు అభివృద్ధి చెందుతుందని, భవిష్యత్‌లో కృష్ణా జలాలు అనిశ్చితంగా మారితే సాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు సీతారామ ప్రాజెక్ట్ జీవధారగా మారుతుందని మంత్రులు తెలిపారు. జూలూరుపాడు టన్నెల్ పూర్తయితే పాలేరు రిజర్వాయర్‌కు గోదావరి నీరు చేరడంతో ఉమ్మడి నల్గొండ జిల్లాకు సీతారామ ప్రాజెక్ట్ వరప్రదాయని అవుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివరించారు. ఇరువురు మంత్రులు రైతాంగం సంక్షేమానికి, సాగునీటి ప్రణాళికలకు సంబంధించి కీలక విషయాలను చర్చించామని, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్ట్ పనులను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించామని వెల్లడించారు.

### గ్రూప్-3 ఫలితాలు
## విడుదల

(మొదటి పేజీ తరువాయి..)

అభ్యర్థుల మాస్టర్ క్వశ్చన్ పేపర్‌తోపాటు ఓఎంఆర్ షీట్లను వ్యక్తిగత లాగిన్‌లో అందుబాటులో ఉంచామని, వీటిని ఏప్రిల్ 12 వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అన్నారు. వెబ్‌సైట్‌లో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే కార్యాలయ పనివేళల్లో ఫోన్ 040-23542185, 23542187 నంబర్లలో సంప్రదించవచ్చని అధికారులు సూచించారు.

**ర్యాంకు మార్కులు**

| ర్యాంకు | మార్కులు |
|---|---|
| 1 | 339.239 |
| 2 | 331.299 |
| 3 | 330.427 |
| 4 | 329.279 |
| 5 | 327.245 |
| 6 | 326.272 |
| 7 | 326.225 |
| 8 | 325.157 |
| 9 | 323.184 |
| 10 | 323.157 |

**టాప్-10 మహిళల మార్కులు (జనరల్ ర్యాంకు)**

| | | |
|---|---|---|
| 1 | 325.157 | (8) |
| 2 | 312.11 | (37) |
| 3 | 309.184 | (46) |
| 4 | 309.157 | (47) |
| 5 | 308.124 | (51) |
| 6 | 307.097 | (55) |
| 7 | 305.056 | (70) |
| 8 | 304.103 | (77) |
| 9 | 303.076 | (82) |
| 10 | 301.239 | (92) |

### డీలిమిటేషన్‌పై
## దుష్ప్రచారం

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 14:**

ఢిల్లీలో కేంద్రంగా బీజేపీపై కాంగ్రెస్ కుట్రలకు తెరలేపిందని బీజేపీ సీనియర్ నేత, రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం నగరంలో మీడియాతో మాట్లాడిన ఆయన, దక్షిణాదిలో బీజేపీ వేగంగా బలపడుతోందని, అందుకే డీలిమిటేషన్ పేరుతో తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే దేశవ్యాప్తంగా దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. నియోజకవర్గాల పునర్విభజనతో ఎలాంటి నష్టం లేదని, కానీ దీనిపై అనవసర రాద్ధాంతం ఎందుకు చేస్తున్నారో కాంగ్రెస్, డీఎంకే స్పష్టత ఇవ్వాలని లక్ష్మణ్ ప్రశ్నించారు. అయితే, డీలిమిటేషన్ ప్రక్రియ 2026 తర్వాత మాత్రమే ప్రారంభం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇదే సమయంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నట్టు లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయలేక రాష్ట్ర ప్రభుత్వం ఆపసోపాలు పడుతోందని, ఒక్క సంవత్సరంలోనే కాంగ్రెస్ పాలనపై వ్యతిరేకత పెరిగిపోయిందని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## 24,25 తేదీల్లో బ్యాంకు ఉద్యోగుల సమ్మె

**న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 14:**

బ్యాంకు ఉద్యోగులు తమ డిమాండ్లు నెరవేర్చాలని ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్స్‌తో జరిగిన చర్చలు విఫలమయ్యాయని బ్యాంకు యూనియన్లు తెలిపాయి. దీంతో ప్రణాళిక ప్రకారం మార్చి 24- 25 తేదీల్లో యథావిధిగా సమ్మె జరుగుతుందని స్పష్టం చేశాయి. ఐబీఏతో జరిగిన సమావేశంలో అన్ని కేడర్లలో నియామకాలు, ఐదు రోజుల పని దినాలు వంటి సమస్యల్ని యూఎఫ్‌బీయూ సభ్యులు లేవనెత్తారు. వీటిపై జరిగిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో ఈ సమస్యలపై ఎటువంటి పరిష్కారం లభించలేదని నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంఎ÷-లాయిస్ జనరల్ సెక్రటరీ ఎల్.చంద్రశేఖర్ అన్నారు. అందుకే ముందు ప్రకటించినట్లుగానే రెండు రోజుల పాటు సమ్మె ఉంటుందని తెలిపారు.

# కొలిక్కిరాని తెలంగాణ బిజెపి అధ్యక్ష పదవి

**బిసి నేతలల్లో ఒకరిని ఎంపి క చేసేందుకు కసరత్తు**

**జాబితాలో ముందుకు చేరిన ధర్మపురి అర్వింద్ పేరు ?**

**న్యూఢిల్లీ,మార్చి14(నేటి ఫోకస్ న్యూస్):**

తెలంగాణలో కమల దళపతి ఎంపిక మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర పగ్గాలు ఎవరికి అప్పగించాలనే అంశంపై జాతీయ నాయకత్వం తర్జనభర్జన పడుతోంది. తెలంగాణలో బీసీ వాదం బలంగా వినిపిస్తోన్న నేపథ్యంలో అధ్యక్షుడి ఎంపిక సవాల్‌గా మారింది. అయితే బిసినే చేస్తారన్న వాదనా ఉంది. లేకుంటే ఎస్సీని కుర్చీలో కూర్చోబెడతారన్న వాదనా ఉంది. ఈ క్రమంలో ధర్మపురి అర్వింద్ పేరు తాజాగా చర్చల్లో ముందుకు వచ్చినట్లు సమాచారం. ఆయన అయితే బండి సంజయ్ లాగా దూకుడుగా వ్యవహరిస్తారని అంటున్నారు. ఏప్రిల్‌లో జాతీయ అధ్యక్షుడి ప్రకటన ఉంటుందని భావిస్తున్నారు. అప్పటిలోగా దేశంలోని సగానికిపైగా రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో తెలంగాణ అధ్యక్షుడి ఎన్నిక మార్చి నెలాఖరులోపు ఉంటుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు.ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి కేంద్రంలో కీలకమైన బొగ్గు, గనుల శాఖ మంత్రిగా ఉన్నారు.



దీంతో పార్టీ రాష్ట్ర నాయకత్వ బాధ్యతలను మరొకరికి అప్పగించాలని భాజపా నాయకత్వం గతంలోనే నిర్ణయించింది. భాజపా రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, ధర్మపురి అర్వింద్, రఘునందన్‌రావులతోపాటు మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొంగిడి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తదితరుల పేర్లు సైతం వినిపిస్తున్నాయి. మురళీధర్‌రావు పేరు కూడా తెరపైకి రావచ్చని కొందరు నేతలు చెబుతున్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల అధికారిగా కేంద్ర మంత్రి శోభా కరంద్లాజేను పార్టీ జాతీయ నాయకత్వం ఇప్పటికే నియమించింది. తెలంగాణ భాజపా పగ్గాలను పార్టీలో ముందు నుంచి ఉన్నవారికే ఇస్తారా? ఇతర పార్టీల నుంచి వచ్చి ముఖ్యనేతలుగా ఉన్న వారికి అవకాశం ఉంటుందా? అన్నది తేలాల్సి ఉంది. ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను భాజపా కైవసం చేసుకోవడం ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ పెంచింది.



## దళితులను తక్కువచేస్తున్న బీఆర్ఎస్ పార్టీ : ఎంపీ చామల

**హైదరాబాద్,మార్చి14(నేటి ఫోకస్ న్యూస్):**

బీఆర్ఎస్ పార్టీ మొదటి నుంచి దళితులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని, అది అందరికి తెలుసునని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ స్పందించారు. గతంలో బీఆర్ఎస్, కెసిఆర్ ప్రభుత్వం దళితులకు విలువ ఇవ్వలేదని ఆయన అన్నారు. ఇప్పుడు తమ స్పీకర్‌ను బీఆర్ఎస్ అవమానించిందని మండిపడ్డారు. కెటిఆర్‌కు దళితులపై ఉన్న ప్రేమేంటో ప్రజలంతా గమనిస్తున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు ప్రభుత్వంలో ఉన్న మీరు స్పీకర్‌కు ఇస్తున్న విలువ ఏంటో తెలుసుకోవాలని పేర్కొన్నారు. దళిత స్పీకర్‌ను అవమానించి, అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేస్తాననడం సిగ్గు చేటని అన్నారు. కెటిఆర్‌కు దళితులపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని.. రెచ్చగొట్టేలా మాట్లాడి అసెంబ్లీని స్తంభింప చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్‌కు అధికార మత్తు వీడలేదు

**అందుకే స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు**

**మండిపడ్డ పెద్దపల్లి ఎమ్మెల్యే వివేక్**

**పెద్దపల్లి,మార్చి14(నేటి ఫోకస్ న్యూస్):**

ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయినప్పటి కీ కూడా ఆపార్టీ లీడర్లకు ఇంకా అహంకారం తగ్గలేదని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వా మి అన్నారు. వారి తీరు చూస్తుంటే ఇంకా అధి కారంలోనే ఉన్నామనే భ్రమలోనే ఉండి ఇష్టా రాజ్యాంగ మాట్లాడుతున్నారని విమర్శించారు. స్పీకర్ పదవిలో ఉన్నవారిని గౌరవించడం మన అందరి బాధ్యతని గుర్తుచేశారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం గోపాల్ రావు పేట్ లోని శ్రీ మల్లికార్జున స్వామి, దొంగతుర్తిలో వెంకటేశ్వర స్వామి వార్లను ధర్మపురి ఎమ్మెల్యే. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి దర్శించుకున్నారు. అనంతరం వివేక్ మాట్లాడుతూ 'స్పీకర్ పదవిలో ఉన్న వారిని అగౌర వపరిస్తే సస్పెండ్ చేసుడు న్యాయమే. రాష్ట్రరా జకీయాలను నాశనం చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం. అందుకే ప్రజలు ఓడించారు. నిన్నఅసెంబ్లీలో దళితుడైన స్పీకర్ పై మాట్లాడిన తీరు దళితలపై మీ వ్యతిరేకత కనిపించింది. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు పూర్తి స్వేచ్ఛ ఉంది' అని తెలిపారు. 'గోపాల్ రావు పేట గ్రామంతోమా కుటుంబానికి మంచి అనుబంధం ఉంది. మీరు చూపే ప్రేమ మరువలేనిది. నేను ఎంపీగా ఉన్న రోజుల్లో ఇక్కడ బ్రిడ్జి మంజూరు చేయించా. గ్రామస్తుల కోరిక మేరకు విశాఖ ట్రస్ట్ నుంచి పాఠశాలల విద్యార్థులకు బెంచీలు అందించాం' అని వివేక్ తెలిపారు. అనంతరం ఇటీవల వివాహం జరిగిన పెద్దపల్లి పట్టణానికి చెందిన భూషణ్వేనా రమేష్ గౌడ్ కూతురు, అల్లుడిని ఆశీర్వదించారు. అలాగే పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎలువక రాజయ్య ఏర్పాటు చేసిన లంచ్ కు హాజరయ్యారు.

## బాలయ్య ఇంటిముందు కారు బీభత్సం

**హైదరాబాద్,మార్చి14(నేటి ఫోకస్ న్యూస్):**

నగరంలోని జూబ్లీహిల్స్‌లో సినీనటుడు బాలకృష్ణ ఇంటి వద్ద ఓ కారు బీభత్సం సృష్టించింది. జూబ్లీహిల్స్‌లోని రోడ్డు నంబర్–1 లో బాలయ్య ఇంటి ముందున్న ఫుట్‌పాత్ పైకి శుక్రవారం తెల్లవారుజామున ఓ కారు వేగంతో దూసుకెళ్లి ఫెన్సింగ్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఫెన్సింగ్‌తో పాటు కారు ముందు భాగం ధ్వంసమైంది. అయితే, కారు డ్రైవర్ నిద్రమత్తు కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. ఆ కారు.. మాదాపూర్ నుంచి జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 45 మీదుగా చెక్‌పోస్ట్ వైపు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది.

## పాక్ మసీదులో పేలుడు

**పలువురికి గాయాలు**

**ఇస్లామాబాద్,మార్చి14(నేటి ఫోకస్ న్యూస్):**

బలోచిస్థాన్‌లో బీఎల్‌ఏ ఉగ్రవాదులు రైలు హైజాక్ చేసి పదుల సంఖ్యలో ప్రయాణికులను ఊచకోత కోసిన ఘటన ఇంకా సద్దుమణగక ముందే పాకిస్థాన్‌లో రంజాన్ పండుగ వేళ మరో దుశ్చర్య చోటుచేసుకుంది. ఖైబర్ ఫఖ్తూంక్వా ప్రావిన్స్‌లోని సౌత్ వజరిస్థాన్ మసీదులో శుక్రవారం ప్రార్థనల సందర్భంగా మధ్యాహ్నంపేలుడు చోటుచేసుకుంది. ఈ పేలుడులో చిన్నపిల్లలతో సహా నలుగురు గాయపడ్డారు. రాజకీయ పార్టీ జమాయిత్ ఉలేమా ఇస్లామ్ నేత అబ్దుల్లా నదీమ్‌ను టార్గెట్‌గా చేసుకుని ఈ పేలుడుకు అగంతకులు పాల్పడినట్టు అధికారులు చెబుతున్నారు. పేలుడు ఘటనలో అబ్దుల్లా నదీప్ తీవ్రంగా గాయపడటంతో అతన్ని, ఇతర క్షతగాత్రులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. కాగా, ఈ ఘటనకు తామే బాధ్యులమని ఇంతవరకూ ఏ ఉగ్రవాద సంస్థ ప్రకటించలేదు.గత నెలలో నౌషెరా జిల్లాలోని దారుల్ ఉలూమ్ హఖ్కాని సెమినరీ జరుగుతుండగా ఆత్మహుతి దాడి జరిగింది. ఈ దాడిలో జేయూఐ–ఎస్ నేత మౌలానా హమిదుల్ హఖ్ హుఖ్కాని సహా ఆరుగురు మరణించగా, 15 మంది గాయపడ్డారు. దీనికి ముందు 2023 జనవరి 30న పెషావర్ పోలీస్ లైన్స్ ఏరియాలో జరిగిన బాంబు పేలుడులో 59 మంది మృతి చెందగా, 157 మంది గాయపడ్డారు.

## 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్ : ఆర్. కృష్ణయ్య

**హైదరాబాద్,మార్చి14(నేటి ఫోకస్ న్యూస్):**

గచ్చిబౌలిలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఉన్న 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్ అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు, ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ విద్యార్థుల సంఘాలతో శుక్రవారం కాచిగూడలోని అభినందన హొటల్లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదని, వేలంపాటలో పాల్గొని భూములు కొనుగోలు చేయరాదని, కొన్నవారు తిరిగి వారి దగ్గర నుండి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ప్రభుత్వ వేలం భూముల వేలం పాటలలో ఎవరు పాల్గొనరాదని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ వేలంలో పాల్గొని భూములను కొనుగోలు చేస్తే, వారి దగ్గర నుండి విద్యార్థి సంఘాలతో కలిసి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం వాగ్దానం చేసిన 2,324.05 ఎకరాలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి బదిలీ చేయాలని సూచించారు. రాష్ట్రంలో 295 గురుకుల హాస్టల్స్ ఉన్నాయని, వాటిలో



ఒక్కటి కూడ సొంత భవనం లేదని, వెంటనే సొంత భవనాలను నిర్మించి ప్రభుత్వ నిజాయితీని చాటుకోవాలని డిమాండ్ చేశారు. భూముల విషయంపై రాష్ట్రపతి, ప్రధాన మంత్రికి త్వరలో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. భావితరాల కోసం ప్రభుత్వం కోరారు. ఈ కార్యక్రమంలో కోలా జనార్ధన్, మురళీకృష్ణ యాదవ్, శివ కుమార్ యాదవ్, డి.అభినీష్, నందగోపాల్, ఉదయ్ నేత, రాజు నేత, మణికంఠ, రవి యాదవ్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మూడు జిల్లాల విద్యార్థులకు గుడ్‌న్యూస్

**ఖీమరో ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటుకు చర్యలు**

**హనుమకొండ, మార్చి14(నేటి ఫోకస్ న్యూస్):**

హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. భవిష్యత్ అవసరాల దృష్ట్యా 100 ఎకరాల విశాలమైన స్థలంలో ఈ క్యాంపస్ నిర్మించాలని అధికారులు భావిస్తున్నారు. ఈ క్యాంపస్ ఏర్పాటయితే.. బాసరలో మాత్రమే ఉన్న ట్రిపుల్ ఐటీ విద్య ఇప్పుడు హనుమకొండలో కూడా అందుబాటులోకి రానుంది. ఈ కొత్త క్యాంపస్ ఏర్పాటుతో మరిన్ని సీట్లు అందుబాటులోకి రానున్నాయి. వరంగల్, కరీంనగర్, మెదక్ జిల్లాల విద్యార్థులకు అనువుగా ఉండేలా ఎల్కతుర్తిని ఎంపిక చేశారు. గురువారం (మార్చి 13న) హన్మకొండ జిల్లాకు వచ్చిన అధికారులు.. క్యాంపస్ ఏర్పాటుకు భూమిని పరిశీలించి, కలెక్టర్‌తో చర్చలు జరిపారు. రెండేళ్లలో క్యాంపస్ సిద్ధం కావచ్చని అధికారులు చెప్తున్నారు. హన్మకొండ జిల్లాలో కొత్త ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటుతో చుట్టుపక్కల జిల్లాల విద్యార్థులకు ఉన్నత విద్య సులభతరం కానుంది. బాసరలో మాత్రమే ఉన్న ట్రిపుల్ ఐటీ ఇప్పుడు హనుమకొండలో కూడా అందుబాటులోకి రానుండటం విశేషం. ఎల్కతుర్తి మండల కేంద్రంలో దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్యాంపస్ నిర్మాణం జరుగుతుంది. ఈ కొత్త క్యాంపస్ ఏర్పాటుతో ట్రిపుల్ ఐటీలో మరిన్ని సీట్లు అందుబాటులోకి వచ్చి, మరింత మంది విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి వస్తుంది.

## నటి రన్యారావుకు చుక్కెదురు



**బెయిల్ పిటిషన్ తోసిపుచ్చిన కోర్టు**

**బెంగళూరు,మార్చి14(నేటి ఫోకస్ న్యూస్):**

కన్నడ నటి రన్యారావుకు చుక్కెదురయ్యింది. దుబాయ్ నుంచి అక్రమంగా బంగారం తీసుకువస్తూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన కన్నడ నటి రన్యారావు కు చుక్కెదురైంది. ఆమె బెయిల్ అభ్యర్థనను ఆర్థిక నేరాల విచారణ కోర్టు శు క్రవారంనాడు తోసిపుచ్చింది. ఈ కేసులో రెండో నిందితుడైన తరుణ్ కొండూరు బెయిల్ అభ్యర్థను శనివారం మధ్యాహ్నం 3 గంటలకు కోర్టు విచారించ నుంది. మార్చి 3న దుబాయ్ నుంచి బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న రన్యారావును డీఐర్ఐ అధికారులు అదుపులోనికి తీసుకున్నారు. ఆమె నుంచి రూ.12.56 కోట్ల అక్రమ బంగారం స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో బెయిలు కోరుతూ ఆమె దాఖలు చేసుకున్న పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరుగగా, ఆమెకు బెయిల్ ఇవ్వరాదని కోర్టును డీఆర్ఐ కోరింది. బెయిలుపై ఆమెను విడుదల చేస్తే ప్రస్తుతం జరుగుతున్న విచారణకు అవరోధం కలుగుతుందని, సాక్ష్యాలను తారుమారు చేయడం, సాక్ష్యులను ప్రభావితం చేసే అవకాశాలున్నాయని వాదించింది.


÷ఖనికి ముందు, డీఆర్ఐ విచారణలో తన పట్ల అధికారులు అనుచితంగా ప్రవర్తించారని, మానసికంగా వేధించారని, బెదిరించారని రెన్యారావు ఇటీవల కోర్టు విచారణలో ఆరోపించింది. అయితే ఈ ఆరోపణలను డీఆర్ఐ తోసిపుచ్చింది. రన్యారావును అదుపులోకి తీసుకున్నప్పుడు, విచారణ జరిపినప్పుడు రికార్డు చేశామని, చట్టబద్ధంగా, గౌరవప్రదంగా విచారణ జరిపామని తెలిపింది. ఈ కేసులో ప్రధాన సూత్రధారుల పాత్ర గుర్తించే దిశగా సిబీఐ దర్యాప్తు జరుపుతుండగా, మనీలాండరింగ్ కోణం నుంచి ఈడీ రంగంలోకి దిగి బెంగళూరు సహా పలు చోట్ల దాడులు చేపట్టింది. మరోవైపు, రెన్యారావు వ్యవహారంలో ఆమె సవతి తండ్రి, సీనియర్ ఐపీఎస్ అధికారి కె.రామచంద్రారావు పాత్ర ఏమేరకు ఉందనే దానిపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒక సీనియర్ అధికారిని నియమించింది.

## బిజెపి బలపడడంతో డిఎంకు కుట్రలు

**డీలిమిటేషన్ ఆందోళన అందులో భాగమే**

**మండిపడ్డ బిజెపి ఎంపి లక్ష్మణ్**

**న్యూఢిల్లీ,మార్చి14(నేటి ఫోకస్ న్యూస్):**



దక్షిణాది పేరుతో కొందరు ర ఆజకీయం చేస్తున్నారని బిజెపి ఎంపి లక్ష్మణ్ మండిపడ్డారు. డీలిమిటేషన్ పేరుతో రాజకీయాలకు తెరతీసారని అన్నారు. ఢిల్లీ కేంద్రంగా బిజెపిపై కాంగ్రెస్ కుట్రలకు తెర లేపిందని లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నగరంలో శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ దక్షిణాదిలో బీజేపీ శరవేగంగా బలపడుతోందని.. అందుకే డీలిమి టేషన్ పేరుతో తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే దేశ వ్యాప్తంగా దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. నియోజకవర్గాల పునర్వి భజనతో ఎలాంటి నష్టం ఉండదని, ఎందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నారో వారికే తెలియాలని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అయినా 2026 తరువాతే డీలిమిటేషన్ పక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయలేక రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ ఆపసోపాలు పడుతోం దని.. సంవత్సరం కాలంలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కామెంట్ చేశారు. రాష్ట్రంలో పరిణామాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని.. తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. డీలిమిటేషన్ అంశంపై అఖిలపక్ష సమావేశం ఎందు కని, ఆరు గ్యారంటీలపై ముందుగా మీటింగ్ పెట్టాల్సిందేని ఎంపి లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# మా బంగారం తుప్ప పడుతోంది

**మాది మాకిచ్చేయండని గాలి పిటిషన్**

**తిరస్కరించిన తెలంగాణ హైకోర్టు**

**హైదరాబాద్,మార్చి14(నేటి ఫోకస్ న్యూస్):**

ఓఎంసీ కేసులో భాగంగా తమ ఇంటి నుంచి స్వాధీనం చేసుకున్న 53 కిలోల బంగారు నగలు తుప్పుపట్టిపోతాయంటూ గనుల వ్యాపారి గాలి జనార్దన్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. ఆ నగలతో పాటు తమ వద్ద సీజ్ చేసిన నగదు, రూ.5 కోట్ల విలువైన బాండ్లను విడుదల చేయాలంటూ గాలి జనార్దన్‌రెడ్డి, ఆయన కుమార్తె జి.బ్రాహ్మణి, కుమారుడు జి.కిరీటిరెడ్డి పిటిషన్లు దాఖలు చేయగా, తెలంగాణ హైకోర్టు వాటిని కొట్టేసింది. బంగారు నగలు తుప్పుపట్టిపోతాయని, విలువ తగ్గుతుందన్న గాలి అభ్యర్థనను తిరస్కరించింది. ఓఎంసీ కేసు విచారణ పూర్తయ్యాకే వాటిపై హక్కులు తేల్చుకోవాలని స్పష్టం చేసింది. అక్రమ మైనింగ్ ద్వారా రూ.884.13 కోట్ల ప్రజాధనం కొల్లగొట్టారని సీబీఐ కేసు నమోదుచేసి, నేరపూరిత సొమ్ముతో కొన్న నగలపై ఈడీ కూడా హక్కులు కోరుతోందని, అందువల్ల ఈ దశలో సీజ్ చేసిన వాటిని అప్పగించాలని ఉత్తర్వులు ఇవ్వలేమంది. ఓఎంసీ కేసు విచారణ పూర్తయ్యాకే నగలను, సొమ్మును తీసుకోవడానికి దరఖాస్తు చేసుకోవచ్చంది.






# ఎన్టీఆర్ ధరించిన గడియారం ధర ఎంతో తెలుసా?

జూనియర్ ఎన్టీఆర్ ఆర్ఆర్ఆర్ సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఒక్కో సినిమాకు వందల కోట్ల రూపాయల పారితోషికం తీసుకుంటారు. తారక్ జీవనశైలి చాలా విలాసవంతమైనది. ఎన్టీఆర్‌కు హైదరాబాద్‌లో విలాసవంతమైన ఇల్లు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, బెంగళూరు, ముంబై, దుబాయ్ సహా అనేక ప్రదేశాలలో ఆస్తులు ఉన్నాయి. ఆయనకు లగ్జరీ కార్ల పెద్ద సేకరణ కూడా ఉంది. ఎన్టీఆర్ ధరించిన వాచ్ విలువ కోట్ల రూపాయలు. ఎన్టీఆర్ దగ్గర కోట్ల విలువైన గడియారాల సేకరణ ఉంది.అప్పుడప్పుడు ఏదో ఒక రకమైన చాలా ఖరీదైన గడియారాలను ధరిస్తారు. ప్రస్తుతం హిందీ చిత్రం 'వార్ 2' షూటింగ్‌లో బిజీగా ఉన్న నటుడు ఎన్టీఆర్ ముంబై విమానాశ్రయంలో చాలా స్టైలిష్‌గా కనిపించాడు. ఎన్టీఆర్ కొత్త లుక్‌తో పాటు, ఆయన ధరించిన వాచ్ కూడా చాలా మంది దృష్టిని ఆకర్షించింది. ఈ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్ ధరించిన వాచ్ ఖరీదు 7.47 కోట్ల రూపాయలు! ఎన్టీఆర్ రోల్స్ రాయిస్ కారు కంటే ఖరీదైన వాచ్ ధరించాడు. ఎన్టీఆర్ రిచర్డ్ మిల్లె 40-01 టర్బైన్ మెక్‌లారెన్ స్పీడ్‌డయల్ వాచ్ ధరించాడు. భారతదేశంలో దీని ధర రూ.7.47 కోట్ల విదేశాల నుండి దిగుమతి చేసుకుని, అన్ని పన్నులు చెల్లించిన తర్వాత, దాని ఖర్చు 8 కోట్లు దాటుతుంది. ఈ వాచ్ చాలా అరుదు. ఈ మోడల్ వాచ్ ప్రపంచవ్యాప్తంగా 106 మాత్రమే ఉన్నాయి. వాటిలో ఒకటి జూనియర్ ఎన్టీఆర్ చేతిలో ఉంది. మెక్‌లారెన్ కారు నుండి ప్రేరణ పొందిన ఈ గడియారం ప్లాటినం, చైనాను కూడా ఉపయోగిస్తుంది. ఈ గడియారం అరుదైన యంత్రాంగాన్ని ఉపయోగించి తయారు చేయబడింది. రిచర్డ్ మిల్లె కంపెనీ ఒక గడియారాన్ని నిర్మించడానికి 2800 గంటలు పట్టిందని చెబుతుంది. ఈ గడియారం చాలా సంక్లిష్టమైన యంత్రాంగాన్ని ఉపయోగించి నిర్మించబడిందని, దీనిని రూపొందించడానికి చాలా మంది అత్యుత్తమ ఇంజనీర్లు, డిజైనర్లు వందల రోజులు పని చేశారని కంపెనీ చెబుతోంది. జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం 'వార్ 2' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమాలో ఆయన హృతిక్ రోషన్ తో కలిసి నటిస్తున్నారు.

## ప్రభాస్ అంటే ఆ మాత్రం క్రేజ్ ఉంటది..

# 21న సలార్ రిలీజ్..




### అప్పుడే బుక్ అయిపోయిన టికెట్స్

కృష్ణంరాజు నట వారసుడిగా ఇండస్ట్రీలోకి వచ్చిన ప్రభాస్ తన క్రేజ్‌ని అమాంతం పెంచుకుంటున్నాడు. మధ్యలో కొన్ని ఫ్లాపులు పలకరించిన తర్వాత వరసగా హిట్స్ అందుకుంటున్నాడు. బాహుబలి సినిమాతో వరల్డ్ వైడ్‌గా అభిమానులను సంపాదించుకున్న ప్రభాస్.. సలార్, కల్కి సినిమాలతో సూపర్ సక్సెస్ అందుకొని తన సత్తా ఏంటో నిరూపించాడు. ఇక ప్రభాస్ తన తర్వాతి సినిమాల లైనప్ చూస్తే దుమ్ము రేపడం ఖాయం. ప్రస్తుతం మారుతితో రాజా సాబ్ అనే సినిమా చేస్తున్న ప్రభాస్.. హను రాఘవపూడి దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నారు. ఆ తర్వాత సందీప్ రెడ్డితో 'స్పిరిట్'.. సలార్ 2, కల్కి 2 చిత్రాలలో నటించనున్నారు. ఇక ప్రభాస్ నటించిన సలార్ చిత్రం ఎంత పెద్ద హిట్టైందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా భారీ యాక్షన్ డ్రామాగా రూపొంది ప్రభాస్ అభిమానులకి మంచి ఫీస్ట్ అందించింది. ఇప్పుడు ఈ చిత్రాన్ని మార్చి 21న రీరిలీజ్ చేయబోతున్నారట. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ స్టార్ట్ అయ్యాయి. పది అంటే పది నిమిషాల్లో థియేటర్లో నాలుగు షో టికెట్స్ సేల్ కావడం అందరిని ఆశ్చర్యపరిచింది. హైదరాబాద్ సిటీలోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ థియేటర్లలో సుదర్శన్ హాలులో సలార్ చిత్రం రీరిలీజ్ అవుతుంది. ఈ థియేటర్‌లో సినిమా చూడడం ఒక అనుభూతి మాదిరిగా ఉంటుంది. అందులో ప్రభాస్ సినిమా చూస్తే ఆ థ్రిల్లే వేరు. అందుకే జనాలు సలార్ సినిమా రీరిలీజ్ చూసేందుకు ఎగబడుతున్నారు. ఈ సినిమా కలెక్షన్స్ విషయంలో సరికొత్త రికార్డ్ క్రియేట్ చేయడం ఖాయం అంటున్నారు. ప్రస్తుతం ప్రభాస్ రెండు పడవల మీద ప్రయాణం చేస్తున్న విషయం తెలిసిందే . ఒక వైపు మారుతి దర్శకత్వం వహిస్తున్న 'ది రాజా సాబ్' చిత్రీకరణలో పాల్గొంటూనే మరొక వైపు హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ఫౌజీ షూటింగ్ పూర్తి చేస్తున్నాడు. కొన్ని రోజులు ఒక సినిమా ఇంకొన్ని రోజులు వేరే సినిమా చేస్తున్నాడు. ఇవి రెండు పూర్తయ్యాక సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్' సినిమా చేయనున్నట్టు తెలుస్తుంది. అయితే స్పిరిట్ సినిమా చేసే సమయంలో సందీప్ పూర్తిగా ప్రభాస్‌ని లాక్ చేయనున్నాడు. ఇక ఈ మూవీ తర్వాతే ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్' సీక్వెల్, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్ చేయనున్నాడని అంటున్నారు.



# అనుపమ పరదా సినిమాలో సమంత గెస్ట్ రోల్?

### 'ఆఆ' తర్వాత కలిసి ఇద్దరు నటన

మలయాళ ఇండస్ట్రీ నుంచి వచ్చిన అందాల భామ అనుపమ పరమేశ్వరన్ వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఓ వైపు కమర్షియల్ సినిమాలు చేస్తూనే.. మరో వైపు లేడీ ఓరియెంటడ్ సినిమాలతో ఆకట్టుకుంటుంది. అనుపమ పరమేశ్వరన్ ఫిబ్రవరి 1996లో కేరళలోని త్రిసూర్‌లో జన్మించారు. 2015లో అల్ఫోన్స్ పుత్రన్ దర్శకత్వం వహించిన ప్రేమమ్ చిత్రంతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తమిళం, తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంటూ తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకుంది. మొన్నటి వరకు సినిమాల్లో పద్ధతిగా కనిపించిన ఈ భామ ఇటీవల గ్లామర్ గేట్లు ఎత్తేసింది. మొన్నామధ్య వచ్చిన టిల్లు స్క్వేర్ సినిమాలో అనుపమ తన అందాలతో కవ్వించింది. సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో ఒకరిగా పాపులర్ అయిన అనుపమ.. ప్రస్తుతం తెలుగులో పరదా అనే చిత్రంలో నటిస్తుంది. అలాగే తమిళంలో మరిసెల్వరాజ్ దర్శకత్వంలో నటుడు ధ్రువ్ విక్రమ్ నటించిన బైసన్ సినిమాలో నటిస్తుంది. అలాగే రీసెంట్ గా అశ్వంత్ మరిముత్తు దర్శకత్వంలో నటుడు ప్రదీప్ రంగనాథన్ జోడిగా డ్రాగన్ అనే చిత్రంలో నటిస్తుంది. సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. ఇదిలా ఉంటే తాజాగా అనుపమ సినిమా పరదా సినిమాలో ఓ సర్ ప్రైజ్ ఉంటుందని తెలుస్తుంది. పరదా సినిమాలో ఓ స్టార్ హీరోయిన్ కూడా నటిస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఆ హీరోయిన్ ఎవరో కాదు. సౌత్ స్టార్ బ్యూటీ సమంత. ఫిలిం సర్కిల్‌లో వినిపిస్తున్న వార్తల ప్రకారం పరదా సినిమాలో సమంత ఓ కీలక పాత్రలో కనిపించనుందని అంటున్నారు. గతంలో అనుపమ సమంత ప్రధాన పాత్రలో నటించిన అఆ సినిమాలో నటించిన విషయం తెలిసిందే. అనుపమకు ఇదే తెలుగులో మొదటి సినిమా. ఆతర్వాత ఇప్పుడు మరోసారి అనుపమ, సమంత కలిసి స్క్రీన్ పై సందడి చేయనున్నారని అంటున్నారు.

# తెలుగువారికి నన్ను దగ్గర చేసిన సినిమా యుగానికొక్కడు



తమిళ నటుడు కార్తీ నటించిన క్లాసిక్ చిత్రాలలో 'యుగానికి ఒక్కడు' (తమిళంలో 'ఆయిరత్తిల్ ఒరువన్') ఒకటి. సెల్వ రాఘవన్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రాన్ని డ్రీమ్ వ్యాలీ కార్పొరేషన్ బ్యానర్ పై ఆర్.రవీంద్రన్ నిర్మించారు. కార్తీ, రీమా సేన్, ఆండ్రియా జెరెమయ్యా ప్రధాన పాత్రల్లో నటించారు. హిస్టర్ బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్ అడ్వెంచర్ డ్రామాగా వచ్చిన ఈ చిత్రం 2010లో విడుదలై తమిళంతో పాటు తెలుగులో సూపర్ హిట్ అందుకుంది. ఇక ఇదే సినిమాతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు నటుడు కార్తీ. అయితే ఇదే సినిమాను దాదాపు 15 ఏండ్ల సంవత్సరాల తర్వాత మళ్లీ రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. మార్చి 14న రీరిలీజ్ కాబోతున్న సందర్భంగా ప్రమోషన్స్‌లో పాల్గొన్నాడు కార్తీ. ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. నన్ను తెలుగువారికి దగ్గర చేసిన చిత్రం యుగానికి ఒక్కడు. నేను ఎన్నో సినిమాలు చేసిన కూడా యుగానికి ఒక్కడు చిత్రం నా కెరీర్‌లో టాప్‌లో ఉంటుందని చెప్పుకొచ్చారు.

# అమీర్‌ఖాన్ ఇంటికి సల్మాన్, షారూక్‌ఖాన్

బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ ఆమీర్ ఖాన్ మార్చి 14న తన 60వ పుట్టినరోజును జరుపుకోనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయనకు ప్రీ బర్త్‌డే విషెస్ తెలుపుతున్నారు సినీ ప్రముఖులు. అయితే ఆమీర్ ఖాన్ 60వ పుట్టినరోజు గుర్తుండిపోయే విధంగా ఉండేందుకు బాలీవుడ్ స్టార్ హీరోలు షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్ అతడికి కలిసినట్లు తెలుస్తుంది. బుధవారం రాత్రి ఆమీర్ ఖాన్‌ని కలిసి అతడి ఇంటినుంచి బయటకు వస్తున్న సల్మాన్, షారుఖ్ వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఒక వీడియోలో సల్మాన్ ఖాన్ అమీర్ ఇంటి నుండి బయటకు వస్తున్నట్లు కనిపించగా.. ఇందులో అమీర్ ను ఆప్యాయంగా కౌగిలించుకున్నాడు సల్మాన్. ఇంకో వీడియోలో షారుక్ వెళ్లబోతుండగా.. ఆమీర్ షారుక్ ముఖంని కవర్ చేసుకోమని చెప్పడం.. షారుఖ్‌ని సెక్యూరిటీ సిబ్బంది కవర్ చేయడం చూడవచ్చు. కాగా ఇందుకు సంబంధించిన వీడియోలను మీరు చూసేయండి. సినిమాల విషయానికి వస్తే.. సల్మాన్ ఖాన్ ప్రస్తుతం సికందర్ సినిమాలో నటిస్తుండగా.. ఆమీర్ సితారే జమీన్ పర్ అనే చిత్రంలో నటిస్తున్నాడు. షారుఖ్ ప్రస్తుతం కింగ్ అనే ప్రాజెక్ట్‌లో నటిస్తున్నట్లు సమాచారం.

